

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ

USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 71 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | శుక్రవారం 22 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

'స్త్రీ శక్తి' థీమ్‌తో 'మహానాడు-2026'

పండుగలా జరపాలన్న చంద్రబాబు

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తెలుగు దేశం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో మే 27, 28 తేదీల్లో జరిగే మహాసభలను 'స్త్రీ శక్తి' అంశంతో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మహాసభల్లో మొత్తం 20 తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. మహిళల సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులు, పాదుపు చర్యలపై ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే ఎం.టి రామారావు సిద్ధాంతాలు, పార్టీ చరిత్రను యువతకు తెలియజేసే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహాసభలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

తెలుగుదేశం పార్టీ ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో జరగనుంది. ఈ మేరకు పార్టీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం తీసుకుంది. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ విధానంలో జరగనున్న మహానాడులో మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని తీర్మానించింది. గురువారం నాడు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్ పద్ధతిలో జరిగింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా, మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

- ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ నిర్ణయం
- మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో తీర్మానం
- మహానాడును పండుగలా జరపాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు
- ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించాలని ఆదేశం

చంపింది టీడీపీ కాదా?

కుట్ర రాజకీయాలు మానాలంటూ చంద్రబాబుకు జగన్ హెచ్చరిక

- శవ రాజకీయాలు చేస్తోంది చంద్రబాబేనన్న జగన్
- తాత రాజారెడ్డి హత్యపై టీడీపీని ప్రశ్నించిన జగన్
- వైఎస్సార్ మరణంపై పాత వ్యాఖ్యలు గుర్తుచేసిన జగన్
- వివేకా కేసులో దస్తగిరిపై జగన్ సంచలన ఆరోపణలు
- ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారన్న జగన్ విమర్శ

మిగతా 2 లో

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో శవ రాజకీయాలు, హత్యా రాజకీయాలు చేస్తోంది చంద్రబాబేనని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో ఎవరిది గొడ్డలి పార్టీ, ఎవరిది గన్ కల్చర్, ఎవరివి కుట్ర రాజకీయాలు అనే అంశాలపై చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీపై బురద చల్లేందుకు చంద్రబాబు, కొన్ని అనుకూల మీడియా సంస్థలతో కలిసి మాఫియా ముఠాగా మారి అబద్ధాలు, దొంగ సాక్ష్యాలు సృష్టిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలకు తమదే అతి పెద్ద బాధిత కుటుంబం జగన్ పేర్కొన్నారు. తమ కుటుంబంలో ముగ్గురు కీలక వ్యక్తులు బలయ్యారంటూ ఆయన పలు సంచలన విషయాలను ప్రస్తావించారు. 1999 ఎన్నికలకు ఏడాది ముందు

మంత్రి నాదెండ్ల ఫైర్

- దీపం పథకంపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల ఆరోపణ
- మధ్యాహ్న భోజనం బియ్యంపై విమర్శలు అవగాహనారాహిత్యంతో చేసినవేనని వ్యాఖ్య
- స్పెషల్ ఫ్లైట్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు.. రూ.222 కోట్లు ఖర్చు చేశారని విమర్శ

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీపం పథకం, మధ్యాహ్న భోజనం నాణ్యత,

రాజకీయం చేస్తే సహించం

- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన రేవంత్ రెడ్డి...
- స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు నాంది పలికింది రాజీవ్ అని కితాబు
- సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య

తెలంగాణ, ఉష శ్రీ

మహిళా రిజర్వేషన్ల ముసుగులో కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని, తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లుకు ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన స్పష్టం చేశారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా

2

క్యాన్సర్ గడ్డ జగన్

- తల్లిని, చెల్లిని తరిమేసి బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్ అంటూ లోకేష్ ఫైర్
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ
- 2029లోపు కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని హామీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ఫేక్ ఖాతాలతో కుట్ర
- గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఇవాళ జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు 'చీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' ఇవ్వొచ్చనిపించిందని, ఆయన అద్భుత నటనకు 'భాస్కర్ అవార్డు' గ్యారంటీ అని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, జగన్‌పై, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత కుటుంబాన్నే కాకుండా, సొంత జిల్లాను, నియోజకవర్గాన్ని కూడా జగన్ మోసం చేశారని ఆరోపించారు.

జగన్ కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు: ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. తల్లిని, చెల్లిని తరిమేశారని, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. "2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్. మొదట గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలి వేటు అని బయటకు వచ్చింది. ఆ తర్వాత దొంగ పేపర్‌లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. కానీ, జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైసీపీకి ముద్దుగా గొడ్డలి పార్టీ అని

'మావిగన్' అందుకే

- స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్
- కేసీఆర్ రూ. 615 కోట్లతో అత్యాధునిక సచివాలయాన్ని కట్టారని ప్రశంస
- 'మావిగన్'కు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పెద్ద దురదృష్టమని వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో కూడా ఏపీకి రాజధాని లేకుండా పోయే ప్రమాదం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

'మావిగన్' అందుకే

తాము ప్రతిపాదించిన 'మావిగన్' పేరు ఎత్తితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, భయంతో మంత్రులతో బూతులు మాట్లాడిస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... సున్నా నుంచి ప్రారంభించాల్సిన అమరావతి కంటే, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్న 'మావిగన్' ప్రాంతాన్ని ప్రత్యామ్నాయంగా చూపించామని జగన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు పలికారని, ఆ వాస్తవాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు తనపై, వైసీపీపై బురద జల్లుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. అమరావతిలో కేవలం రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని.. రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు కేవలం స్కామ్‌ల కోసమే ముందుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ. 47,387 కోట్లు అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో ఇప్పటికే రూ. 1,200 కోట్లతో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తాత్కాలిక భవనాలు ఉన్నప్పటికీ, మళ్లీ కొత్తగా కడతామనడం విచ్చలవిడి దోపిడీకి నిదర్శనమన్నారు. కొత్తగా నిర్మించ తలపెట్టిన 5 బిల్డింగ్‌ల అంచనాలను జగన్ ప్రశ్నించారు. ఈ ఐదు బిల్డింగులు డిజైన్లకే రూ. 401 కోట్లు తగలేశారని, మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 10,665 కోట్లుగా చూపించారని లెక్కలు కట్టారు. "ప్రస్తుత అంచనాల ప్రకారం చదరపు అడుగుకు నిర్మాణ వ్యయం రూ. 20,427 అవుతోంది. దీనికి ఫర్నీచర్, ఇంటీరియర్ ఖర్చులు కూడా కలిపితే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుంది. ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికే చదరపు అడుగుకు రూ. 4,500 లోపు ఖర్చవుతుంటే, ఇక్కడ ఇంత భారీ ఖర్చు దేనికి?" అని జగన్ నిలదీశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతోనే అత్యంత ఆధునిక సచివాలయాన్ని నిర్మించారని, కానీ ఏపీలో మాత్రం కొత్త టెండర్ల పేరుతో పాత కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

చంపింది టీడీపీ కాదా?

చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడే తన తాత రాజారెడ్డి హత్యకు గురయ్యారని, తన తాతాను చంపింది టీడీపీ కాదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌ను పులివెందులకు పరిమితం చేయాలనే రాజకీయ కోణంలోనే ఈ హత్య జరిగిందన్నారు. ఈ కేసులో నిందితులను హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో దాచిపెట్టి అధికార దుర్వినియోగంతో రక్షించారని ఆరోపించారు. అసెంబ్లీలో 'నువ్వు సభకు ఎలా వస్తావో చూస్తాం' అని వైఎస్ రాజశేఖరరెడ్డిని ఉద్దేశించి చంద్రబాబు అన్న క్లిప్పింగులు ఇప్పటికీ ఉన్నాయని, ఆ మాట అన్న నాలుగు రోజులకే వైఎస్సార్ ప్రమాదంలో చనిపోయారని జగన్ గుర్తుచేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తానే చంపానని టీవీ లైవ్ షోలలో ఒప్పుకున్న దస్తగిరి అనే వ్యక్తి ఇవాళ పోలీసుల అండతో స్వేచ్ఛగా తిరుగుతున్నాడని.. చంద్రబాబుకు, దస్తగిరికి ఒకే లాయర్ (లూథ్రా) వాదిస్తున్నారని, దీని వెనుక ఎవరి క్రిమినల్ బ్రెయిన్ ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు. చంద్రబాబు వియ్యంకుడు బాలకృష్ణ గన్ పట్టుకుని ఇద్దరిని కాల్చిపడేశారని జగన్ అన్నారు. నందమూరి హరికృష్ణ ప్రమాదంలో చనిపోతే పరామర్శకు వెళ్లి కేటీఆర్‌తో పొత్తుల గురించి మాట్లాడిన చంద్రబాబువి శవ రాజకీయాలు కావా అని ప్రశ్నించారు. సొంత మామ, రాజకీయ భిక్ష పెట్టిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి, సీఎం కుర్చీ, పార్టీ, గుర్తు లాక్కుని ఆయన చనిపోవడానికి కారణమైంది చంద్రబాబేనని విమర్శించారు. విజయవాడలో నిరాహార దీక్ష చేస్తున్న వంగవీటి మోహనరంగాను నరికి చంపిన కేసులో నిందితుడు వెలగపూడి రామకృష్ణబాబు ప్రస్తుతం టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారని జగన్ చెప్పారు. అలాగే ఎన్టీఆర్ పై దాడి కేసులో అరెస్టయి, లాడ్జీలో శవమై తేలిన మల్లెల బాబ్జీ మరణం వెనుక కూడా చంద్రబాబు హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. "నేను మంచివాడ్ని కాబట్టే మా తాతను చంపిన వాళ్లు కూడా ఇవాళ ప్రశాంతంగా తిరుగుతున్నారు.. నేను చెడ్డవాడినైతే వాళ్లు అలా ఉండేవారా?" అని జగన్ ప్రశ్నించారు. విలువలు, విశ్వసనీయత, మాటకు కట్టుబడి రాజకీయం చేయడం తమ నైజమని.. 77 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు ఇలాంటి చిల్లర, కుట్ర రాజకీయాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. చంద్రబాబుకు బహుశా ఇదే చివరి రాజకీయ టర్మ్ కావచ్చని అన్నారు.

రాజకీయం చేస్తే సహించం

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ఈ దేశంలో స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు నాంది పలికిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తితోనే పార్లమెంట్, అసెంబ్లీలలోనూ మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలన్నారు. భారతదేశానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, టెలికాం విప్లవాన్ని పరిచయం చేసి ప్రపంచ పటంలో దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని రేవంత్ కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సరళీకృత విధానాలే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాయని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాంతానికి, గాంధీ కుటుంబానికి మధ్య దశాబ్దాల కాలంగా ఒక అవినాభావ సంబంధం ఉందని, అది కేవలం రాజకీయ బంధం మాత్రమే కాదని.. కుటుంబ సంబంధాల కంటే ఎంతో పవిత్రమైనదని ఆయన వ్యాఖ్యానించారు.ఎకోట్లాది మంది ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి, సోనియా గాంధీ తీసుకున్న సాహసోపేతమైన చారిత్రాత్మక నిర్ణయంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ గడ్డపై తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం ఇక్కడి ప్రజలు గాంధీ కుటుంబం చేసిన త్యాగాన్ని, సహాయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న ప్రజా ప్రభుత్వం పూర్తిగా రాజీవ్ గాంధీ ఆశయాలు, స్ఫూర్తితోనే ప్రజాక్షేమం కోసం ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

క్యాన్సర్ గడ్డ జగన్

పేరు పెట్టాం" అని లోకేష్ అన్నారు. జగన్ నటన చూస్తే తనకే ఆశ్చర్యం వేస్తుందని, బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు వేయడం ఆయనకు అలవాటని వ్యాఖ్యానించారు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని, రియల్ ఎస్టేట్ వ్యాపారి దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, తమపై కేసులు పెడతామని బెదిరించారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు కేసులకు భయపడతామా అని ప్రశ్నించారు. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారని, త్వరలో ఆయన సమయం కూడా వస్తుందని, చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

2029 లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం: జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడపకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా, ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని లోకేష్ ప్రజలను ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకోలేదని విమర్శించారు. "యువగళం పాదయాత్రలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ.లక్ష కోట్ల విలువైన పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. 2029 ఎన్నికలలోపు కడప స్టీల్ ప్లాంట్‌లో కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించే బాధ్యత నేను తీసుకుంటా," అని లోకేష్ హామీ ఇచ్చారు.

కూటమి మధ్య చిచ్చుకు సైకో బ్యాచ్ కుట్ర: కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని లోకేష్ ఆరోపించారు. "జనసేన ముసుగులో మనల్ని, టీడీపీ ముసుగులో జనసేనను ఫేక్ అకౌంట్లలో తిడతారు. మనమంతా అప్రమత్తంగా ఉండాలి. కూటమి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా జగన్ ముఠా కుట్రలను తిప్పికొట్టాలి," అని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, పల్నాడులో తోట చంద్రయ్య వంటి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.

చేసిన మంచిని చెప్పాల్సిన బాధ్యత కేడర్ దే: రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని లోకేష్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, దీని కోసమే ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకార భరోసా, చేనేత, మరమగ్గాలకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 16 వేల టీచర్ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని, ఉగాదికి 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చామని గుర్తు చేశారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు.

కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి: ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు పాస్‌పోర్టు మాత్రమేనని, కార్యకర్తలు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మమేకం కావాలని లోకేష్ హితవు పలికారు. టీడీపీ కేడర్‌పై గత పాలకులు పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మా చుట్టూ తిరిగితే పదవులు రావు, ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయి. పనిచేసే వారిని గుర్తించడానికే మైటీడీపీ యాప్ తీసుకువచ్చాం" అని తెలిపారు.

వర్చువల్ మహానాడును విజయవంతం చేయండి: అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పిలుపు మేరకు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని లోకేష్ తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో కార్యకర్తలను సమీకరించి మహానాడును విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన బాధ్యత మరింత పెరిగిందని, తనకు అప్పగించిన ప్రతి పనినీ చిత్తశుద్ధితో చేస్తానని అన్నారు.

గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండండి: నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని లోకేష్ గట్టిగా సూచించారు. పార్టీ శాశ్వతమని, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించవద్దని కోరారు. అధికారం వచ్చిందని అహంకారం చూపొద్దని, ప్రజలు ప్రతి కదలికను గమనిస్తున్నారని హెచ్చరించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి 2029లో ఎన్డీఏను గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి కోరినట్లు కడపలోని అర్బన్ పాఠశాలలకు మౌలిక వసతులు, చెరువుల ఆధునీకరణకు నిధులు కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కడపలో మంత్రి నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్: నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం అనంతరం నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కులగణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. భూనిర్వాసిత కోటాలో నియమితులైన జేపీఏ ఉద్యోగుల సీనియారిటీని యథావిధిగా వన్ టైం బేసిస్ భూ నిర్వాసితుల ప్రాధాన్యత కోటా కింద కొనసాగించాలని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత రైతుల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పుంగనూరు పట్టణంలోని ప్రమీలా నగర్ లో రోడ్డు ఆక్రమణకు గురైందని, సర్వే నిర్వహించి దారి ఏర్పాటుచేయాలని పట్టణానికి చెందిన హేమాద్రి కోరారు. కడప జిల్లా, పట్టణంలో బలిజ భవనానికి 50 సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు బలిజ కాపులకు ఈడబ్ల్యూఎస్ కింద 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా బలిజ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

'స్త్రీ శక్తి' థీమ్‌తో 'మహానాడు-2026'

సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో మహానాడు నిర్వహణ, అజెండాపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మహానాడులో ప్రవేశపెట్టాల్సిన తీర్మానాలపై చంద్రబాబు కీలక సూచనలు చేశారు. మొత్తం 20 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు 4, అండమాన్‌కు 1 తీర్మానం ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఉమ్మడి తీర్మానాలు, చివరగా ఒక కీలక రాజకీయ తీర్మానాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని నిర్ణయించినందున, కార్యక్రమం మొత్తం ఆ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు, వారి హక్కులకు టీడీపీ కట్టుబడి ఉందని, ఆ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలోనూ మహిళలనే భాగస్వాములను చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీటితో పాటు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల వంటి అంశాలపై మహానాడులో కూలంకషంగా చర్చ జరగాలని ఆదేశించారు. 'మన దేశం-మన బాధ్యత' పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న పొదుపు చర్యలపైనా ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు. రాష్ట్రంలో 'ప్రత్యర్థి పార్టీ' పేరిట జరుగుతున్న అరాచకాలను, కుట్రలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారిలో అవగాహన పెంచేలా మహానాడు కార్యక్రమాలు ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. హైబ్రిడ్ పద్ధతిలో ఈసారి మహానాడు జరుగుతున్నప్పటికీ, దాని స్ఫూర్తి మాత్రం తగ్గకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు.

మహానాడును ఒక పండుగలా నిర్వహించాలని, రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపైనా టీడీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అగ్ర నాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అన్ని క్లస్టర్లలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మహానాడును ప్రారంభించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు.

మంత్రి నాదెండ్ల ఫైర్

ప్రత్యేక విమానాల వినియోగం వంటి అంశాలపై జగన్ పూర్తిగా అసత్యాలు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ అన్ని విమర్శలకు గణాంకాలతో సహా ఘాటుగా సమాధానమిచ్చారు.

దీపం పథకంపై పారదర్శకంగా ఉన్నాం: "దీపం పథకం కింద అర్హులైన వారందరికీ గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, దీన్ని కూడా జగన్ రాజకీయం చేయడం దారుణం" అని మనోహర్ అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే నాలుగు విడతలుగా ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో దాదాపు 3.77 కోట్ల మంది లబ్ధిదారులకు రూ. 3,037 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రస్తుతం ఐదో విడత కొనసాగుతోందని, ఇప్పటికే 48 లక్షల మంది బుక్ చేసుకున్నారని చెప్పారు. "ఇది జగన్ ప్రభుత్వంలో లాగా బటన్ నొక్కే కార్యక్రమం కాదు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో కోటి 20 లక్షల కనెక్షన్లు ఉన్నా, డబుల్ కనెక్షన్లు, కమర్షియల్ కనెక్షన్లు, అర్హత లేనివి పోగా, అర్హులందరికీ పథకం అందుతోంది" అని స్పష్టం చేశారు.

మధ్యాహ్న భోజనంపై సవాల్ : డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై జగన్ చేసిన విమర్శలను మనోహర్ తిప్పికొట్టారు. "పొరుగు రాష్ట్రాల్లో ఎక్కువ ధర ఉన్నా, మన రైతులు త్యాగం చేసి ప్రభుత్వానికి నాణ్యమైన బీపీటీ, సోనా మసూరి బియ్యాన్ని అందించారు. క్యూఆర్ కోడ్ ట్యాగింగ్‌తో పండించిన రైతు నుంచి పాఠశాలకు చేరే వరకు ప్రతి దశను పారదర్శకంగా ట్రాక్ చేస్తున్నాం. దమ్ముంటే ఏ పాఠశాలకైనా వచ్చి భోజనం నాణ్యతను పరిశీలించాలని జగన్‌కు నేను సవాల్ విసురుతున్నాను" అని అన్నారు.

హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌ది: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రయాణాలపై జగన్ చేసిన విమర్శలపై నాదెండ్ల తీవ్రంగా స్పందించారు. "ప్రపంచంలోనే అరుదైన రికార్డు జగన్‌కు ఉంది. ఉండవల్లిలోని తన ఇంటి నుంచి 5 కిలోమీటర్ల దూరంలోని అమరావతికి హెలికాప్టర్‌లో వెళ్లిన మహానుభావుడు ఆయన. తన ఐదేళ్ల పాలనలో స్పెషల్ ఫ్లైట్లు, హెలికాప్టర్ల కోసం రూ. 222 కోట్లు ప్రజాధనం ఖర్చు చేసిన జగన్, ఈరోజు ఇతరులను విమర్శించడం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ పనులకు పార్టీ నిధులతో, వ్యక్తిగత పనులకు తన సొంత సంపాదనతో ప్రయాణిస్తారని, జగన్‌లా కాంట్రాక్టర్లను బెదిరించి ప్రైవేట్ విమానాల్లో తిరగలేదని అన్నారు.

అమరావతిపై పైశాచిక ఆనందం : అమరావతి రైతుల త్యాగాన్ని గుర్తించకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను నాదెండ్ల తీవ్రంగా ఖండించారు. "అమరావతి రైతుల క్షోభను చూసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. రాజధాని కోసం రైతులు పడిన బాధను, ప్రాణత్యాగాలను విస్మరించి మాట్లాడటం జగన్ అహంకారానికి నిదర్శనం. మూడు గీతలు గీస్తే రాజధాని అయిపోతుందనుకోవడం మూర్ఖత్వం. ఐదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి, కనీస సమాచారం లేకుండా బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలి" అని హితవు పలికారు.

బక్రీద్ సెలవు తేదీ మార్పు..ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి, (ఉషశ్రీ)మే 21: బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగ సందర్భంగా ప్రకటించిన సాధారణ సెలవు తేదీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది. ముందుగా మే 27 (బుధవారం)గా ప్రకటించిన సెలవును ఇప్పుడు మే 28 (గురువారం)కు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్ర దర్శనం ఆధారంగా బక్రీద్ పండుగ మే 28న నిర్వహించే అవకాశం ఉందని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై పరిశీలించిన ప్రభుత్వం సాధారణ సెలవును 28వ తేదీకి మార్చాలని నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్-బి) జి.ఓ ఆర్.టి నెం.1007ను గురువారం విడుదల చేసింది. నీగోటిబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ , 1881 కింద ఈ సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం

నేటినుంచి "వన్ మంత్ - వన్ కాన్స్టిట్యూయెన్సీ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం

అమరావతి,(ఉషశ్రీ)మే 21: రాష్ట్రంలోని రెవెన్యూ సంబంధిత ప్రజా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "వన్ మంత్ -- వన్ కాన్స్టిట్యూయెన్సీ -- ఫోర్ విజిట్స్" పేరుతో కొత్త కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలులోకి రానుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నెలకు నాలుగు సార్లు జిల్లా కలెక్టర్ పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించి పరిష్కరించనున్నారు. గ్రామాల్లో అధిక సంఖ్యలో ఉన్న భూ వివాదాలు, వెబ్ల్యాండ్ సమస్యలు, సరిహద్దు వివాదాలు, పాత సర్వే నంబర్ల లోపాలు, కుటుంబ భూవివాదాలు తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరిం చనున్నారు. ప్రతి శుక్రవారం సంబంధిత నియోజకవర్గంలో కార్యక్రమం నిర్వహించబడుతుంది. ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామాల వారీగా 22-ఏ నిషేధిత భూముల జాబితా, పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుల వివరాలను ముందుగానే ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమాన్ని నాలుగు విడతలుగా నిర్వహించనున్నారు. మొదటి విడతలో ఫిర్యాదుల స్వీకరణ, రెండో విడతలో పరిశీలన మరియు సమాచారం, మూడో విడతలో సమస్యల పరిష్కారం, నాలుగో విడతలో ముగింపు మరియు ప్రజాభిప్రాయ సేకరణ చేపడతారు. అన్ని ఫిర్యాదులను పీజీఆర్ఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ వివాదరహిత గ్రామాల నిర్మాణం, ఫిర్యాదుల సమయపూర్వక పరిష్కారం, భూ రికార్డుల ఖచ్చితత్వం పెంపు, ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందడం వంటి లక్ష్యాలు సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వస్తోంది.

పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించండి

విజయవాడ,(ఉషశ్రీ)మే 21: నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ప్రకారం అదనంగా నియమించబడిన పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. బెంజ్ సర్కిల్ వద్ద నిర్వహించిన 8వ డివిజన్ కార్నర్ మీటింగ్‌లో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం మాట్లాడారు. నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ ద్వారా జీతాలు చెల్లిస్తూ కొత్తగా 150 మంది పారిశుద్ధ్య కార్మికులను సీనియర్ డ్వాక్రా గ్రూపుల నుంచి తీసుకోవాలని కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ, అధికారులు కోటాల పేరుతో ఇతరులను నియమించారని ఆరోపించారు. విధుల్లో చేరిన పలువురు కార్మికులు డ్వాక్రా గ్రూపుల్లో లేకపోవడంతో కొత్తగా గ్రూపులు ఏర్పాటు చేయాలని చెప్పి, అప్పటి వరకు జీతాలు నిలిపివేయడం అన్యాయమన్నారు.ఎండ తీవ్రతలో కార్మికులతో విధులు చేయించుకుంటూ మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బకాయి జీతాలు చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

గుంటూరు, (ఉషశ్రీ) మే 21: గుంటూరు కమిషనరేట్ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో సెంట్రల్ ఎక్సైజ్, సెంట్రల్ ట్యాక్స్ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సీబీఐసీ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నూతన కమిషనర్ అరుణ్ రిచర్డ్‌ను కలిశారు. గురువారం గుంటూరు కన్నావారితోటలోని సెంట్రల్ జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో సంఘ నేతలు టి. వివేకానంద, పి.వి. సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పి. కోటేశ్వరరావులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. తొలుత నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌కు పెన్షనర్ల సంఘ నాయకులు పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అడిషనల్ కమిషనర్ బి. లక్ష్మీనారాయణను కూడా కలిసి సమస్యలు వివరించారు. సమస్యల పరిష్కారం కోసం తరచూ అదాలత్‌లు నిర్వహించాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి విశ్రాంత ఉద్యోగిని గౌరవంగా చూసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి సర్వీస్ బుక్ జీరాక్స్ ప్రతులు ఇవ్వాలని, ఉద్యోగి మరణిస్తే కుటుంబ సభ్యులకు తక్షణం ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యామిలీ పెన్షన్ మంజూరులో తలెత్తే వివాదాలను పరిష్కరించి అర్హులకు పెన్షన్ అందేలా చూడాలని కోరారు. అలాగే పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయానికి జీఎస్టీ భవన్‌లో ప్రత్యేక గది కేటాయించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ్ రిచర్డ్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పెన్షనర్లను సర్వీస్ ఉద్యోగులతో సమానంగా గౌరవిస్తామని తెలిపారు. ప్రతి పెన్షనర్ తన సమస్యలను నేరుగా కమిషనర్ దృష్టికి తీసుకురావచ్చని, తమ హయాంలో విశ్రాంత ఉద్యోగుల

స్కూల్, కాలేజీ బస్సులపై ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు

విజయవాడ,(ఉషశ్రీ)మే 21: నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల రవాణా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నగర వ్యాప్తంగా స్కూల్, కాలేజీ బస్సులపై ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ షిరిన్ బేగం సూచనలతో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. నాల్గవ ట్రాఫిక్ ఏసీపీ డి.పావన్ కుమార్ పర్యవేక్షణలో, నాల్గవ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ బాబు సిబ్బందితో కలిసి పటమటలోని ఎస్.ఆర్.కె. కళాశాల బస్సులను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా బస్సులకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లు పరిశీలించారు. అలాగే బస్సుల్లో అత్యవసర ద్వారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా తనిఖీ చేశారు. డ్రైవర్లకు హెవీ వెహికల్ లైసెన్స్‌తో పాటు తగిన అనుభవం ఉందో లేదో కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలకు సంబంధించిన వాహనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. బస్సుల్లో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థల యాజమాన్యాలపై మరియు డ్రైవర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే భారీ జరిమానాలు విధించి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను తరలించే వాహనాల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన అధికారులు, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్"కు శ్రీకారం

శాఖాధిపతులతో కమిషనర్ ధ్యానచంద్ర వీడియో కాన్ఫరెన్స్

విజయవాడ,కార్పొరేషన్ (ఉషశ్రీ)మే 21: రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శాఖాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని సంపూర్ణ పరిశుభ్రతతో తీర్చిదిద్దడమే "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రధాన లక్ష్యమన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతోనే "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు నగరవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. నాలుగు వారాలపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రెడ్ స్పాట్లు, ఎల్లో స్పాట్ల గుర్తింపు మరియు శుభ్రత పనులు చేపడతారు. రెండో వారంలో స్ట్రాం వాటర్ డ్రైన్లు, ప్రధాన కాలువలు, ఉపకాలువల శుభ్రతపై దృష్టి సారించనున్నారు. మూడో వారంలో నివాస, వాణిజ్య ప్రాంతాల్లో బల్క్ వేస్ట్ జనరేటర్ల శుభ్రత నిర్వహించనుండగా, నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్వహణ చేపట్టనున్నారు. నగరంలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని కమిషనర్ సూచించారు. ప్రజలందరూ భారీగా పాల్గొని విజయవాడను మరింత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు, చూడి పశువుల వధ నిషేధం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ)మే 21 బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న గోవధ నిషేధం మరియు జంతు సంరక్షణ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆవులు, లేగదూడలు, చూడి పశువులను వధించడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో గురువారం జిల్లా జంతు సంక్షేమ సంఘం సమావేశం ఇంచార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో పోలీస్, రెవిన్యూ, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులతో కలిసి బక్రీద్ సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమల్లో ఉన్న "ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు జంతు సంరక్షణ చట్టం--1977" ప్రకారం ఆవులు, దూడలు మరియు కొన్ని వర్గాల పశువులను వధించడం నిషేధించబడిందన్నారు. మే 28న జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడా నిషేధిత జంతువుల వధ జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవిన్యూ, పశు సంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, మార్కెటింగ్ శాఖల సిబ్బందితో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి జిల్లాలో నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా నిషేధిత జంతువుల వధ లేదా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే అడ్డుకుని కేసులు నమోదు చేయాలని సూచించారు. జంతువులకు కూడా జీవించే హక్కు ఉందని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. జంతు సంరక్షణ చట్టం--1960 ప్రకారం గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు వంటి జంతువులను మాత్రమే చట్టబద్ధంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 ప్రకారం అడవి జంతువులను వేటాడడం లేదా వధించడం నేరమన్నారు. పశువుల రవాణా విషయంలో కూడా నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. సెంట్రల్ మోటార్ వెహికల్స్ యాక్ట్--1989 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం రవాణా శాఖ అనుమతి పొందిన వాహనాల్లో మాత్రమే పశువులను తరలించాల్సి ఉంటుందని తెలిపారు. వాహనాల్లో తగిన స్థలం, గాలి, వెలుతురు, ఆహారం మరియు ప్రాథమిక చికిత్స వసతులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా చట్టపరంగా అనుమతించబడిన జంతువుల ను మాత్రమే వినియోగించాలని, ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలగకుండా సహకరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సీఈవో పి.జగదాంబ, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కోటిలింగరాజు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జవ్వాద్ హుస్సేన్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.జయకర్ జాన్సన్, డీపీఆర్ఓ టి.నాగేశ్వరరావు, డిఇఓ ఇ.నారాయణ, సీటీఓ డి.శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏడి కె. సునీల్, ఎస్పీసీఏ సభ్యుడు టి.రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతం అవడం అంటే జనం బలపడడమే:బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం: (ఉషశ్రీ) మే 21: ప్రజల కోసం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం వచ్చిన జనసేన పార్టీ బలపడడం అంటే జనం బలపడడమేనని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట లో బుధవారం రాత్రి నిర్వహించిన జనసేన చేరికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాదేపల్లి నాగరాజు, కొండపల్లి ఈశ్వరరావు, మాదేపల్లి రంగారావు, మాదేపల్లి సూర్యనారాయణ, మాదేపల్లి శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీను, కట్ట అన్నవరం, ఖండవల్లి శ్రీనివాసు, షేక్ అలీ సాహెబ్, వెంప వీరయ్య తదితరులు 100 మంది, వెంకట్రావు పాలెం నుంచి మాదాసు సురేష్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నూతనంగా పార్టీలోకి చేరుతున్న వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కుల మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేసే పార్టీని ఎండగట్టాలని, దేశ సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న కూటమి సర్కార్కు మరొకసారి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ కులం అంటే నమ్మకమైన కులమని గతంలో ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని తమకు కాంగ్రెస్ వెన్నంటి ఉందని నమ్మకంతో నేటికీ ఎస్సీ సామాజిక వర్గం కాంగ్రెస్ వెనకాల ఉందని పిల్ల కాంగ్రెస్ అని చెప్పుకుని వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ఎస్సీలకు వచ్చే నిధులను కూడా దారి మళ్లించి వారికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2019 నుంచి జనసేనలో తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఆయన స్పష్టం చేస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, మాజీ ఉపసర్పంచ్ నార్పరెడ్డి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు సిద్ధ వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు, అధికారులు వడ-గాల్పుల పై అప్రమతంగా ఉండాలి

- చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ) మే 21: రానున్న వారం రోజుల పాటు వడగాల్పులు వీచి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమతంగా ఉండాలని ఇంచార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. వేసవి తీవ్రతపై ఇంచార్జ్ కలెక్టర్ ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాసిల్దార్లు, ఎంపీడీవోలతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే అవసరాల మేరకు వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. బస్టాండ్, మార్కెట్ ప్రదేశాలు, ముఖ్య కూడల్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి వడగాల్పులు పై తీసుకోవలసిన జాగ్రత్తలపై పట్టణాలలో ముఖ్య ప్రదేశాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, రైల్వే గేట్ల వద్ద మరియు ముఖ్యమైన ప్రదేశాలలో నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, పీహెచ్సీలలో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుచున్నందున పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ప్రధానంగా బస్టాండ్స్, మార్కెట్ కూడళ్ళలో, ఆసుపత్రులు, పాఠశాలల్లో, వృద్ధులకు , పారిశుధ్య కార్మికులు పనిచేసే చోట, తోపుడుబళ్ళపై విక్రయించేవారికి, గృహం లేక బయట నివసిస్తున్న వారికీ త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ వంటివి సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. అన్ని సచివాలయాల్లో తాగు నీరు, అత్యవసర మందులు, ఓ.ఆర్.ఎస్ వంటివి సిద్ధంగా ఉంచాలన్నారు. పక్షులు, జంతువుల కోసం పశు సంవర్ధక శాఖ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు సూచించారు. పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతి అధికారికి ఆదేశించారు. అన్ని సచివాలయాలలో స్థానిక ఆసుపత్రుల మెడికల్ అధికారుల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలనీ, ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని ఆయన అధికారులను కోరారు. చలివేంద్రాలు వద్ద వినియోగించే కుండలను ఉదయం, సాయంత్రం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. అలాగే గ్లాస్ తో ముంచుకుని తాగకుండా, ట్యాప్ వున్న కుండలను ఏర్పాటు చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, డిపిఓ వై.దోసిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి (మే 22) జిల్లాలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్"

- ముమ్మరంగా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
- జూన్ 20 వరకు అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు
- ఇంచార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ) మే 21 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" మహా యజ్ఞంలో భాగంగా జిల్లాలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మే 22 నుండి జూన్ 20, 2026 వరకు నాలుగు వారాల పాటు ముమ్మర పారిశుధ్య డ్రైవ్ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" నిర్వహించనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ డ్రైవ్‌ను పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో నిర్వహించిన సమీక్షలో వివరాలను వెల్లడించారు.

నాలుగు వారాల కార్యాచరణ ప్రణాళిక: స్వచ్ఛ సర్వేక్షన్ 2025–26 ప్రమాణాల ఆధారంగా ఈ డ్రైవ్‌ను నాలుగు వారాల పాటు నిర్వహించనున్నారు.

మొదటి వారం (మే 22 - మే 28): గత స్వచ్ఛ సర్వేక్షన్‌లో గుర్తించిన రెడ్, ఎల్లో బ్లాక్ స్పాట్ల నిర్మూలన, ప్రధాన రహదారులు, జంక్షన్ల క్లీనింగ్, రోడ్ మార్కింగ్స్ మరియు కర్బ్ పెయింటింగ్స్. రెండవ వారం (మే 29 –– జూన్ 4): వర్షాకాలానికి ముందే వరద కాలువలు, నాలాల పూడికతీత మరియు ఇరుకైన సందుల లోతైన శుభ్రత.

మూడవ వారం (జూన్ 5 - జూన్ 11): నివాస, వాణిజ్య సముదాయాలలో 100% తడి–పొడి చెత్త వర్గీకరణ. బల్క్ వేస్ట్ ఉత్పత్తిదారులచే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నియమాల అమలు.

నాల్గవ వారం (జూన్ 12 - జూన్ 20): అన్ని పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ల సంపూర్ణ శానిటైజేషన్, చెత్త వేసే సమస్యాత్మక ప్రాంతాల పూర్తి నిర్మూలన.

కఠిన చర్యలు - పారదర్శకత: నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు: సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉల్లంఘించే హోటళ్లు, మార్కెట్లు, కల్యాణ మండపాలపై కఠిన చర్యలు ఉంటాయి. అవసరమైతే నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసే అధికారాలు కలెక్టర్లకు ఉన్నాయి.

జియో-ట్యాగింగ్: 'జియోస్టాట్ టీమ్' అనే థర్డ్–పార్టీ ఏజెన్సీ ద్వారా పనులకు ముందు, తర్వాత ఫోటోలను జియో–ట్యాగ్ చేసి రోజువారీ నివేదికలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. డ్యాష్‌బోర్డ్ పరిశీలన: మున్సిపల్ కమిషనర్లు వార్డుల వారీగా మైక్రో ప్లాన్స్ సిద్ధం చేసి, ప్రతి రోజు రాత్రి 8 గంటల లోపు వివరాలను ఎమ్ఐఎస్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యం: ఒకే రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీల్లో ఏకకాలంలో నిర్వహించిన అతిపెద్ద క్లీన్‌లీనెస్ డ్రైవ్‌గా దీనిని నిలిపి, "గిన్నిస్ వరల్డ్ రికార్డ్" సాధించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, జియోస్టాట్ బృందాలు డాక్యుమెంటేషన్ సిద్ధం చేస్తున్నాయి. ఈ రికార్డులో పశ్చిమగోదావరి జిల్లా ముందుండాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ డ్రైవ్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఉత్తమ మున్సిపాలిటీలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు ఉంటాయని, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు మరియు ప్రజలందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు

జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా నైపుణ్యాభివృద్ధి కోర్సులు రూపొందించాలి

ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం: (ఉషశ్రీ) మే 21: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా రూపొందించే శిక్షణా కోర్సులు జిల్లాలోని యువతీ యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో గురువారం నైపుణ్య, ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన మరియు ప్రభుత్వానికి సమర్పణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ సూచనల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను సమీక్షించి, జిల్లాలో ఉపాధి అవకాశాలకు అనుగుణంగా ప్రతిపాదిత ఉద్యోగ పాత్రల డిమాండ్‌ను ఖరారు చేయడం, పరిశ్రమల అవసరాల విశ్లేషణ చేపట్టడం, శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా రూపొందించడం వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణలు అందించేందుకు అవసరమైన కోర్సులను రూపొందించాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సూచించారు. మహిళల అభివృద్ధికి దోహదపడే విధంగా మార్కెట్ అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు. మత్స్యశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ శాఖ ద్వారా సూచించిన వివిధ కోర్సులను పరిగణనలోకి తీసుకుని, ఆయా కోర్సులకు అనుగుణంగా ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతను గుర్తించాలని ఆదేశించారు. సముద్ర, మత్స్య ఆధారిత ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా శిక్షణా కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు. టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ, రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక మరియు ఆధ్యాత్మిక రంగాలకు సంబంధించిన వృత్తి నైపుణ్య కోర్సులను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలు, స్థానిక ఉపాధి అవకాశాలను మ్యాపింగ్ చేసి, టూరిజం గైడింగ్ వంటి రంగాల్లో యువతకు శిక్షణ కల్పించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటీఐలు, ఇతర నైపుణ్యాభివృద్ధి కేంద్రాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను యువతీ యువకులు పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతి నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాల వైపు ముందడుగు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.లోకమాన్, జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన బాంబ్ స్క్వాడ్ స్టోర్‌రూమ్, వర్క్‌షాప్ ప్రారంభం

విజయవాడ,(ఉషశ్రీ)మే 21: ఎన్‌టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసే దిశగా సిటీ సెక్యూరిటీ వింగ్ బిడిబిఎస్ (బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్) కు సంబంధించిన నూతన స్టోర్‌రూమ్, వర్క్‌షాప్, డాగ్ హ్యాండ్లర్స్ రెస్ట్‌రూమ్ భవనాలను నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రారంభించారు. విజయవాడలోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ రిబ్బన్ కట్ చేసి భవనాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర భద్రతలో సిటీ సెక్యూరిటీ వింగ్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ విభాగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రముఖులు, వీవీఐపీలు, ముఖ్య వ్యక్తుల పర్యటనలు, వివిధ బందోబస్తులు, నార్కోటిక్స్ కేసులు, నేర పరిశోధనల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించడంలో బాంబ్ డిటెక్షన్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ సౌకర్యాలు సిబ్బంది పనితీరును మెరుగుపరచడంతో పాటు వారి సంక్షేమానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ఆధునికీకరణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం, క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీ కృష్ణ కాంత్ పటేల్, అడ్మిన్ డీసీపీ కెజీవీ సరిత, సి.ఎస్.డబ్ల్యూ డీసీపీ ఎస్‌వీడీ ప్రసాద్, ఏసీపీలు, ఏఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ కేంద్రం పనుల పరిశీలన

తిరుపతి, మే 21: తిరుపతిలోని టిటిడి ఎస్వీ గోశాలలో నిర్మాణంలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ పనులను టిటిడి జేఈవో డా. ఎ. శరత్ బుధవారం పరిశీలించారు. టిటిడి ఈవో ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు పెండింగ్ పనులను సమీక్షించినట్లు తెలిపారు. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్, నెయ్యి తయారీ కేంద్రం పనులను జూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీ గోశాలలో రోజుకు సుమారు 2 వేల లీటర్ల పాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గోశాల నుంచి సేకరించే పాలను వినియోగించి స్వామివారి కైంకర్యాలు, సేవల కోసం పాలు, పెరుగు, నెయ్యి తదితర ఉత్పత్తులను టిటిడి స్వయంగా తయారు చేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నెయ్యి తయారీ ప్లాంట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయని, త్వరలో ట్రయల్ రన్ నిర్వహించి మిగిలిన పనులను పూర్తి చేయాలని సూచించారు. దేశీయ ఆవుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, నీరు, విద్యుత్, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి మౌలిక వసతులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ యూనిట్ ద్వారా రోజుకు 2 వేల లీటర్ల పాల నుంచి సుమారు 80 కిలోల నెయ్యి తయారు చేసే అవకాశం ఉందని, భవిష్యత్తులో సామర్థ్యాన్ని 10 వేల లీటర్ల వరకు పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జేఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, ఈఈ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

విజయవాడ, కలెక్టరేట్ (ఉషశ్రీ) మే 21 : ఎన్‌టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో 22న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రెడ్డిగూడెం మండలం కొత్త రెడ్డిగూడెంలోని విజయ డెయిరీ కృష్ణా మిల్క్ యూనియన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలు, వినతులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల వినతులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వినతిని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

విజయవాడ, మే 21: వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పీఎన్‌బీఎస్)లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పీఎన్‌బీఎస్‌లోని ప్లాట్‌ఫారం నెం. 31, 32 వద్ద శ్రీ దుర్గా మల్లేశ్వరి వ్యాపార సంస్థ అధినేతలు శేఖర్, జాజుల సాంబశివరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఎన్‌బీఎస్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పవన్ కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. వేసవి ఎండల్లో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రయాణికులు అభినందించారు.

సెప్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలితే ఉపేక్షించేది లేదు

- సెప్టిక్ వాహనాల రిజిస్ట్రేషన్, మ్యాపింగ్ చేసి పర్య వేక్షణకు ఆదేశాలు
- మంజూరైన ఎస్‌టీపీలు, ఎఫ్ఎస్‌టీపీలు కోసం భూసేకరణ వేగవంతం చేయాలి
- ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే అంశాలపై అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి....



భీమవరం: (ఉషశ్రీ) మే 21 : హైదరాబాద్‌లో శిక్షణలో ఉన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజినీరింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి నిర్వహించిన ఈ సమీక్షలో ఎస్‌టీపీలు, ఎఫ్ఎస్‌టీపీలు కోసం భూసేకరణ, గ్రంథాలయ పన్ను వసూళ్లు, పట్టణ పారిశుద్ధ్యం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ స్పందన, ఆపరేషన్ క్లీన్ స్వీప్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సెప్టిక్ ట్యాంకర్ల ద్వారా సేకరించిన మలవిసర్జనలను ఎక్కడపడితే అక్కడ పారబోస్తున్న ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని సెప్టిక్ ట్యాంకర్ వాహనాలను తక్షణం రిజిస్టర్ చేయించి, వాటి మ్యాపింగ్ పూర్తి చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన ఎస్‌టీపీలు (Sewage Treatment Plants), ఎఫ్ఎస్‌టీపీలు (Faecal Sludge Treatment Plants) కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నరసాపురంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీపీని పూర్తిస్థాయి లో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ట్యాంకర్ల ద్వారా సేకరించిన మలవిసర్జనలను అనుమతిలేని ప్రదేశాల్లో పారబోస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. పాలకొల్లు, తణుకు, భీమవరం పట్టణాల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి కంపోస్టు తయారీకి అనువైన చెత్త శుద్ధి ప్లాంట్లను అందుబాటులో ఉన్న స్థలాల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శుద్ధి అనంతరం మిగిలే కఠిన వ్యర్థాల నిర్వహణ కోసం ల్యాండ్‌ఫిల్ లైనింగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రంథాలయ పన్ను వసూళ్లలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వసూలైన మొత్తాల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి అందజేయాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ల పనితీరుపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని క్యాంటీన్లు ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సర్వేలో తక్కువ ర్యాంకులు సాధించడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలతో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పరిశీలిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సర్వేలో మెరుగైన ర్యాంకులు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్య ర్యాంకింగ్స్‌లో జిల్లా 12వ స్థానానికి పడిపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దుకాణాల ముందు చెత్త కనిపించినా, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నా సంబంధిత వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. "చెత్త వేస్తూ ఉంటే శుభ్రం చేస్తూనే ఉంటారా? సమస్యను మూలంలోనే అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి" అని అధికారులను హెచ్చరించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

తెనాలిలో పి ఎన్ టి ఎంప్లాయిస్ ఎన్నికల్లో పలువురు విజయం

గుంటూరు, ఉషశ్రీ: తెనాలి పి ఎన్ టి ఎంప్లాయిస్ ఎంఎస్సీ లిమిటెడ్ వార్షిక ఎలక్షన్ సందర్భంగా నాలుగు డైరెక్టర్ల ఎన్నికల ఏ1 ఫంక్షన్ హాల్లో జరిగింది.,24 సంవత్సరల తర్వాత జరిగిన ఎన్నికల్లో రెండు ప్యానెల్స్ అభ్యర్థులు హోరాహోరీగా రాష్ట్ర నలుమూల నుండి పోస్టల్ టెలిగ్రామ్ ఓటర్లు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీనియర్ ప్యానల్ లో సాయి ప్రసాద్ మరొకవైపు ఎక్స్ ఆర్మీ శ్రీనివాసరావు పోటీ పడ్డారు., రాష్ట్ర కేంద్ర నాయకత్వాలు సీనియర్ ప్యాన్లకు సపోర్ట్ చేశాయి, ఎక్స్ ఆర్మీ శ్రీనివాస్ గారి ప్యానల్ కు కామ్రేడ్ డి ఎస్ ఎన్ గారి ఆశీస్సులు, పోస్ట్మాన్ రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, శ్రీను, వసంతరావు యూనియన్లకు అతీతంగా మద్దతుగా నిలిచినారు. 24 సంవత్సరాల అభ్యర్థి ఎంత సీనియర్ను కూడా ఓడించారు.. ఎన్ యు జి డి ఎస్ అభ్యర్థి అయిన బి ప్రవీణ్ కు వ్యతిరేకంగా ఆ యూనియన్ రాష్ట్ర నాయకత్వం పనిచేసిన కానీ నవీన్ విజయ ఆపలేకపోయారు. అలాగే వివిధ సొసైటీలకు చెందిన సీనియర్ నాయకులు డిఎల్ కాంతారావు , తన్నీరు శ్రీనివాస్ బాబు , బిఎంఎస్ నాయకులు కూడా ఎక్స్ ఆర్ మీ శ్రీనివాస్ గారి ప్యానెల్కు మద్దతు ఇచ్చాయి. టెలికాం కు సంబంధించిన ఒక డైరెక్టర్ పోస్ట్ కు టెలికామాల్ ఎంప్లాయిస్ అందరూ వచ్చి ఓటు వేశారు. అలాగే ఈ ప్యానెల్ కి కర్త,కర్మ,క్రియ అయినటువంటి శ్రీ దేవిరెడ్డి మాణిక్యరావు సూర్య, పోతురాజు ఎంతో ప్రయాసలకు వచ్చి ప్యానల్ను గెలిపించారు. .4 డైరెక్టర్లు ఘన విజయం సాధించారు, రజాక్, ప్రవీణ్, ఏం రవికుమార్, సోమరాతు శ్రీనివాస రావు డైరెక్టర్గా ఎన్నికయ్యారు..ఈ.నెల 19న జరిగిన ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా సోమరవుతూ శ్రీనివాసరావు , సెక్రెటరీగా మండలనేని శివయ్య, ట్రెజరర్ గా టి పోతురాజు, సోమశేఖర్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ నెల 22న ఆచంట నియోజవర్గంలో రెండవ విడత "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం..

భీమవరం: (ఉషశ్రీ) మే 21: "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న ఆచంట బాలంవారిపాలెం పి4 భవనం నందు ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" జిల్లాలో ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మొట్టమొదటిగా ఆచంట నియోజకవర్గంలో మే 15న మొదటి విడత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ నెల 22 శుక్రవారం రెండవ విడత పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ఆచంట బాలంవారిపాలెం పి4 భవనం నందు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు వివిధ ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఉదయం 7:30 గంటలకే బాలంవారిపాలెం పి4 భవనంకు విధిగా చేరుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సిఐటియు నాయకులను అరెస్టు చేయడం సరికాదు: సిపిఎం

ఆకివీడు: (ఉషశ్రీ) మే 21: సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సిఐటియు నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆకివీడు ఏరియా కమిటీ కార్యదర్శి కే.తవిటినాయుడు ప్రకటన విడుదల చేశారు ఉండి రోడ్ లో రైస్ మిల్లు వద్ద ఆక్వా ఫ్యాక్టరీ డ్రైన్ క్లీన్ చేస్తున్న కార్మికులపై ఒకేసారి ఆక్వా ఫ్యాక్టరీలో విషవాయువు వదలడంతో కార్మికులకు ఊపిరి ఆడక అపస్మారక స్థితిలో పడిన 3గురు కార్మికులు... ముగ్గురిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది అయితే వారి విషయం తెలుసుకున్న జూవీ, జఙఖ రాష్ట్ర, జిల్లా నాయకులు హుటాహుటిన భీమవరం లో చికిత్స పొందుతున్న రాజర్షి ఆసుపత్రికి వెళ్లగా జిల్లా ఎస్పీ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ , డీఎస్పీ లు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడంతో కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని జఙఖ నేతలు ప్రశ్నించడంతో అత్యుత్సాహం చూపిన డీఎస్పీ, సి.ఐ లు కార్మిక నేతలను దౌర్జన్యానంగా లాగి అరెస్టులు చేశారు కార్మికులకు అండగా ఉండే సిపిఎం పార్టీ సిఐటియు నాయకులను అరెస్టు చేయడం దారుణమని అన్నారు అరెస్టైన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి వాసుదేవరావు, సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు గార్లు ఉన్నారు

ఆకివీడు సీఐ కాళీ చరణ్ కు ఉత్తమ ప్రతిభ పురస్కారం

ఆకివీడు: (ఉషశ్రీ) మే 21: పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు కాళీ చరణ్ ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. భీమవరం నిర్వహించిన క్రైమ్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి, భీమవరం డిఎస్పి రఘువరన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. నేర నియంత్రణలో సీఐ కాలే చరణ్ చూపిన ప్రతిభకు గాను ఈ పుష్కరం లభించింది. ఈ కార్యక్రమంలో నర్సాపురం డిఎస్పి సుధాకర్ మరియు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు

పులి దాడిలో మృతిచెందిన పశువులకు నష్టపరిహారం అందజేత

దేవీపట్నం, మే 20.05.2026
ఉష శ్రీ ప్రతినిధి వెంకట్: పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని కొత్తవీధి, గోరగొమ్మి, కృష్ణవరం, తాళ్ళపాలెం, నల్లగొండ గ్రామాల్లో గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో పెద్దపులి దాడిలో మృతిచెందిన పశువుల యజమానులకు మంగళవారం నష్టపరిహారం అందజేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. జిల్లా అటవీ అధికారి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు రంపచోడవరం అటవీ డివిజన్ ద్వారా బాధిత రైతులకు పరిహారం చెక్కులను అందజేశారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం పశునష్టానికి పరిహారం చెల్లించినట్లు అధికారులు పేర్కొన్నారు. పశువులపై రైతులకు ఉన్న అనుబంధం వెలకట్టలేనిదని, అయితే జరిగిన నష్టానికి ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందించామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. సకాలంలో పరిహారం అందజేసిన అటవీ శాఖ చర్యల పట్ల బాధిత రైతులు హర్షం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు పశువులను మేపేందుకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అడవిలోకి ఒంటరిగా వెళ్లరాదని అధికారులు సూచించారు.

తాడేపల్లిగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాల పరిశీలన

- ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ ప్రారంభం
- వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో అధికారుల పర్యటన

తాడేపల్లిగూడెం: (ఉషశ్రీ) మే 21 : పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాధ్యసాధ్యాలపై ప్రారంభ స్థాయి పరిశీలన (ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ) చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఞూూ×)కు చెందిన చెన్నై ప్రాంతీయ కార్యాలయం నుంచి వచ్చిన ఆరుగురు సభ్యుల మల్టీ-డిసిప్లినరీ బృందం గురువారం తాడేపల్లిగూడెం మండలంలోని వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో పర్యటించింది. ఈ పర్యటనలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఇంచార్జి ఆర్డీఓ ప్రవీణ్ వీణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. భౌగోళిక పరిస్థితులు, భూసేకరణకు అనుకూలత, రవాణా అనుసంధానం, వాతావరణ పరిస్థితులు, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, సమీప ప్రాంతాల్లో ఎత్తైన నిర్మాణాలు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు వంటి సాంకేతిక అంశాలపై సమగ్రంగా అధ్యయనం నిర్వహించారు. ప్రతిపాదిత ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై ప్రాథమిక సమాచారాన్ని అధికారులు సేకరించారు. అలాగే భూభాగ స్వరూపం, పరిసర గ్రామాల పరిస్థితులు, కనెక్టివిటీ, రహదారి సదుపాయాలపై కూడా పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. విమానాశ్రయం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలన అనంతరం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఞూూ×) బృందం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మాట ఇచ్చి మోసం చేసి ధరల భారం ప్రజలను మోపుతున్న
వైనాన్ని గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి - జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలి రెడ్డి

ఉష శ్రీ విజయనగరం మండల ప్రతినిధి : వైస్సార్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు మరియు అనుబంధ విభాగాల సభ్యులతో జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సమావేశం అయి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైస్సార్ పార్టీ కి గ్రామస్థాయి నాయకులు, అనుభంద విభాగాల సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలని తెలియజేసారు, ఏదయితే ప్రతి గ్రామ పంచాయతీ లో వైస్సార్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, అనుభంద విభాగాల సభ్యులు ఫోటో వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలి అని శ్రీనివాసనాయుడు కోరారు, ఫోటో వెరిఫికేషన్ ఎంత వేగంగా జరిగితే పార్టీ అధిష్టానం ఈ కమిటీల్లో ఉన్న సభ్యులు అందరికి పార్టీ ఐడెంటిటీ కార్డు లు మరియు ప్రతి ఒక్క సభ్యుడుకి పార్టీ ఇన్సూరెన్స్ కూడా చేయిస్తుంది అని అన్నారు, పార్టీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తింపు ఇస్తుంది అని అన్నారు,స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేందుకు వైస్సార్ పార్టీ ప్రతి గ్రామంలో అజేయమైన శక్తిలా 100 నుంచి 120 మంది బలమైన వైస్సార్ పార్టీ సైన్యం ఏర్పాటు జరిగింది అని అన్నారు, కూటమి ప్రభుత్వం పెంచిన నిత్యావసర ధరలు, పెంచిన కరెంటు చార్జీలు, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఈ ప్రజా వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని బంగాళాఖతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు హెచ్చరించారు, ప్రతి గ్రామంలో ఉన్న వైస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ బి. యల్. ఏ.(బూత్ లెవెల్ ఏజెంట్)లు అప్రమత్తంగా ఉండాలి అని జూన్ నెల 15 వ తేదీ నుండి జులై 24 వరకు రాష్ట్రంలో (ఞ×=)స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం లో వైస్సార్ పార్టీ తరుపున ప్రతి బూత్ లో నియమించిన దీూూ లు దీూూ లతో కలిసి ప్రతి రోజు ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ లో పాల్గొనాలని, ఇది చాలా కీలకమైన కార్యక్రమం అని వలిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నియోజకవర్గం డిజిటల్ మేనేజర్ కర్రోతు ప్రసాద్, యూత్ అధ్యక్షులు రెల్లిశివ, బైరెడ్డి లక్ష్మణరావు, పిసిని శ్రీను ,ప్రభాత్ కుమార్, రెల్లి వేంకటేష్, కిషోర్, అలియమ్మ, వైస్సార్ పార్టీ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, అనుభంద విభాగాల సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఉన్న స్వాతిని ఫోన్ లో పరామర్శించిన ఎంపీ: పుట్టా మహేష్ కుమార్ యాదవ్

ఏలూరు: (ఉషశ్రీ) మే 21: తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న నూజివీడు మండలం 'పొలసానిపల్లి' గ్రామానికి చెందిన తల్లీ తండ్రి లేని 25 సంవత్సరాల స్వాతి అనే యువతి కొద్ది రోజుల క్రితం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి, తన ఆరోగ్య సమస్యను, వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులేని పరిస్థితిని వివరించగా, ఆమె పరిస్థితిని చూసి ఎంపీ చలించి, అప్పటికప్పుడు తక్షణ ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందించడమే కాకుండా ఆమెకి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ వార్తలు అన్ని మీడియాలలో వచ్చాయి. అయితే అక్కడితో వదిలి పెట్టేయకుండా, తర్వాతి రోజే ఆ యువతిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. హామీ ఇచ్చిన ప్రకారం ఆమె వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందేట్లు చూస్తున్నారు. అంతేకాదు తన ఆఫీసు సిబ్బంది ద్వారా ఆమెకు ప్రతిరోజూ ప్రత్యేక పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. హామీ ఇచ్చినట్లుగానే మూడు చక్రాల వాహనాన్ని కూడా కేవలం మూడు రోజుల్లోనే అందించారు. అక్కడితో ఆగకుండా, ఆమె కోలుకునే వరకూ ప్రతి రోజూ వెళ్లి ఆమె యోగ క్షేమాలు తెలుసుకుని చెప్పాలని, ఆమెకు ఏ అవసరం, ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఆమె కోలుకునే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. తాజాగా గురువారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతితో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యాధి పూర్తిగా తగ్గేవరకూ చికిత్స చేయించుకోవాలని చెప్పిన ఎంపీ, ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని, వైద్యం చివరి వరకూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో తీవ్ర ఆయాసంతో, మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడగా ప్రస్తుతం ఆయాసం, ఊపిరితిత్తులలో చేరిన నెమ్ము తీవ్రత కొంత తగ్గిందని చెప్పిన యువతి, ఎంపీ కి ఫోన్ లోనే కృతజ్ఞతలు తెలియచేసింది.

గండ్ల సీతారాంపురంలో 'ఒక మాసం – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు' కార్యక్రమం: ప్రజల వద్దకే అధికారులు

ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. మార్కాపురం జిల్లా వెలిగండ్ల మండలం గండ్ల సీతారాంపురం గ్రామంలో 'ఒక మాసం--ఒక గ్రామం--నాలుగు సందర్శనలు' కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యలతో పాటు ఇతర ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకే చేర్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ?ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పి.డి.ఓ), డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), మరియు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వి.ఆర్.ఓ.) తదితర ఉన్నతాధికారులు ఉమ్మడిగా పాల్గొన్నారు. వీరంతా గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని పలు వీధుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులు, రైతుల నుంచి భూ సమస్యలు (ఆర్.ఓ.ఆర్, మ్యుటేషన్లు), ఉపాధి హామీ, మరియు ఇతర స్థానిక సమస్యలపై నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నెల రోజుల్లోగా శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడం ఆపాలి

కదిరి (ఉష శ్రీ) మే 22: ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి రమణ డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి పథకం వలన ఆర్టీసీ సిబ్బందిపైన పనిభారం ఎక్కువైందని, ఓవర్ లోడు తో కండక్టర్లు, డ్రైవర్లు డ్యూటిలు చేయలేకపోతున్నారని, కావున బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలకు ప్రభుత్వం వెంటనే స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకున్నచో ఉద్యమం ఉధృతము చేస్తామని నాయకులు తెలిపారు. మహిళలకు జిరో టిక్కెట్టువలన పొదుపు చర్యలు తీసుకోవచ్చని, ప్రభుత్వము ఈ విషయం లో ఆలోచన చేయడము లేదని, ఖర్చులను ప్రొత్సహిస్తున్నదని తెలిపారు. రిటైర్డు ఉద్యోగులకు సెటిల్ మెంట్స్ చేయలేదని, పాత ఫించన్ అమలు చేయాలని డిమాండు చేశారు. ఉద్యోగులకు నూతన పి.ఆర్.సి చేయించాలని, పెండింగ్ లో వున్న కరువుభత్యము ప్రకటించాలని డిమాండు చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రములో కార్యదర్శి బైరిశెట్టి, జీవ్లా నాయక్, ఓబులేసు, ఉత్తన్న, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నారపరెడ్డి, ఈశ్వర నాయక్, గురుమూర్తి, అబ్దుల్ రహిమాన్, ఆదినారాయణ, రామయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

యువ రాజకీయాలకు నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ..

శేరిలింగంపల్లి ఉష శ్రీ : భారతదేశ యువతకు రాజకీయాల్లో కొత్త దిశానిర్దేశం చేసిన మహానేత, ఆధునిక భారత నిర్మాణ శిల్పి, మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కేఫ్ సమీపంలో నాయకులు రవి కుమార్ నాయా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ యువనాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించేందుకు ఓటు హక్కు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికాం, ఐటీ రంగాలకు పునాదులు వేయడం, కంప్యూటరైజేషన్‌కు శ్రీకారం చుట్టడం వంటి నిర్ణయాలు దేశ భవిష్యత్తును మలిచాయి" అని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళా సాధికారత, సమ్మిళిత విద్య, సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమాలు, శాంతి ఒప్పందాల అమలు వంటి అనేక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,బాష్పాక యాదగిరి,నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వర్ రావు,శేఖర్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,ప్రభాకర్ రెడ్డి,కనకమామిడి నరేందర్ గౌడ్,రాములు గౌడ్,నర్సింహ గౌడ్, మిరియాల ప్రీతం,రాజేష్,శివకుమార్,విష్ణు, పద్మరావు,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,వెంకట్ రెడ్డి,సాదిక్,జావేద్,రామచందర్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,గోపాల్ నాయక్,శంకర్ గౌడ్,చిన్న,కార్తీక్ గౌడ్,రిజ్వాన్,అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ జిల్లా క్రీడాకారుల అద్భుత విజయం

కృష్ణా జిల్లా, ఉష శ్రీ: ఈ నెల 15, 16, 17 తేదీలలో గద్వాలలోని బృందావన్ గార్డెన్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 16వ నేషనల్ ఓపెన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి కృష్ణ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో రాణించి, 23 బంగారు పతకాలని, 4 వెండి పతకాలని, 1 కాంస్య పతకాన్ని సాధించి పతకాల పంట పండించారు. జిల్లా కీర్తి పతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగురవేసి అందరూ గర్వించేలా చేశారు. ?కృష్ణ జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ ఎం. అంకమ్మరావు, సీనియర్ కోచ్‌లు బి. కాశీనాథ్ రెడ్డి, ఎస్. పావని సాయి, ఎం. బాలచందర్ ల నిరంతర మద్దతు, ప్రత్యేక శిక్షణ, క్రీడాకారుల్లో నింపిన నూతనోత్తేజం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే మన ఆటగాళ్లు ఈ అపూర్వ విజయాలను సొంతం చేసుకున్నారు. సబ్-జూనియర్ విభాగం (స్పారింగ్ విభాగం) లో డి .విరాజ్ సాయి కాంస్య పతకం, నిత్య పెయిర్ లో బంగారు, సామ్రాట్ బంగారు, యోగశ్రీ మహాలక్ష్మి బంగారు, మౌనిష్ బంగారు, అక్షిత బంగారు, లియో సోనాల్ బంగారు సాధించాగా ఇతర క్రీడాకారులు బంగారు, రజత, కాంశ్య పతకాలు సాధించారు. ?జాతీయ స్థాయిలో ఇంతటి ఘన విజయాన్ని సాధించి,ఉమ్మడి కృష్ణ జిల్లాకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను, వారికి వెన్నుముకగా నిలిచిన కోచ్‌లను, అసోసియేషన్ ప్రతినిధులను పలువురు క్రీడాభిమానులు, ప్రముఖులు అభినందిస్తున్నారు.

దాకమర్రిలో జోరుగా 'బడిబాట' ప్రచారం

భీమునిపట్నం, ఉష శ్రీ: దాకమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంచడమే లక్ష్యంగా గురువారం గ్రామంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థుల చిత్రాలతో కూడిన భారీ ఫ్లెక్సీతో ఉపాధ్యాయులు, అధికారులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారులు శివరాణి, శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, కార్పొరేట్ స్థాయి వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ దాకమర్రి ప్రధానోపాధ్యాయురాలు హిమబిందు, ఎస్ఎంసీ చైర్మన్ కామేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

రాష్ట్రంలో కళారంగంపై ప్రత్యేక దృష్టి

భీమునిపట్నం, ఉష శ్రీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళల అభివృద్ధి కోసం ముఖ్యంగా పద్య, గద్య నాటక రంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం తన చాంబర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో నాటక అకాడమి డైరెక్టర్, జనకవి ఐనాడ దుర్గాప్రసాద్ ను అభినందిస్తూ మన రాష్ట్రంలో నాటకరంగాన్ని మరియు నాటక రంగ కళాకారులను ప్రోత్సహించి, ప్రభుత్వ పథకాలను వారి ద్వారా ప్రచారం చేయించాలని సూచించారు. అనంతరం ఐనాడ దుర్గాప్రసాద్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కార్యనిర్వహణ అధికారి మల్లికార్జున మరియు నాటక అకాడమి డైరెక్టర్లు పాల్గొన్నారు.

చిల్ల పేట, జీరు పేట గ్రామాలను 1 లేదా 2 వార్డుల లోనే ఉంచండి

భీమునిపట్నం, ఉష శ్రీ: చిల్ల పేట, జీరు పేట గ్రామాలను జీవిఎంసీ 1 లేదా 2 వ వార్డు లలోనే ఉంచాలని గ్రామస్తులు భీమిలి జోనల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. విశాఖపట్నం వార్డు విభజన ప్రక్రియ మ్యాప్ ను 120. వార్డులుగా విభజించి చుపించారు. అందులో చిట్టివలస రేవెన్యు పరిధిలో ఉన్న గ్రామాలు చిల్లపేట, జీరుపేట గ్రామలను భీమిలి లో కలిపారని, అది చూచిన గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి చిట్టివలస రెవిన్యూ లో ఉన్న చిల్ల పేట, జీరు పేట గ్రామాలను 1 లేదా 2 వ వార్డులో ఉంచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు చిల్ల భాస్కర్ రెడ్డి, జీరు వెంకట రెడ్డి, బింగి హరికిరణ్ రెడ్డి, జే. కే. రెడ్డి, ఈశ్వర్ రెడ్డి జెడ్ సి ని కోరారు.

రోడ్డు ప్రమాదాల వ్యక్తి దుర్మరణం

ఎలమంచిలి, మే 21,ఉష శ్రీ. యలమంచిలి మండలం, మర్రిబంద జంక్షన్ సమీపం వద్ద అనకాపల్లి వైపు నుండి తుని వైపు వెళ్తున్న ఏపీ 39 ఆర్ జి 5250 అను నెంబర్ గల కారు టైర్ పంక్చర్ అవ్వడం వలన అదుపు తప్పి రోడ్ ప్రక్కకు పల్టీలు కొట్టడం వలన అందులో ఉన్న కారు డ్రైవర్ చనిపోగా, మరొక వ్యక్తి కి తీవ్ర గాయాలు అయినవి. చనిపోయిన వ్యక్తి కాకినాడ జిల్లా, యు కొత్తపల్లి మండలం, నాగులపల్లి గ్రామానికి చెందిన పెనుమళ్లు వెంకట నాగ బుల్లి ప్రసాద్ రెడ్డి తండ్రి వీర వెంకట రమణ రెడ్డి, 30 సంవత్సరాలు గా తెలిసింది.

కరోనా సమయంలో మృతి చెందిన డాక్టర్ సుధాకర్‌కు నివాళిగా నిరసన కార్యక్రమం

అనంతపురం (ఉష శ్రీ) మే 21: నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్కులు మరియు పీపీఈ కిట్లు కావాలని ప్రభుత్వాన్ని కోరిన కీర్తిశేషులు డాక్టర్ సుధాకర్‌పై అప్పటి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. సుధాకర్‌ను నడిరోడ్డుపై బట్టలు ఊడదీసి ఒక పిచ్చివాడిగా చిత్రీకరించి చిత్రహింసలకు గురి చేశారని, ఆ అవమానాలు మరియు వేధింపులే ఆయన మరణానికి కారణమయ్యాయని అన్నారు. డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అన్యాయాన్ని దళిత సంఘాలు ఎప్పటికీ మర్చిపోలేవని పేర్కొంటూ, ఆయన మరణించిన ఈ రోజును దళిత సంఘాలు "చీకటి రోజు"గా భావిస్తున్నాయని తెలిపారు. అనంతరం డాక్టర్ సుధాకర్‌కు నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో వరసిద్ధి వినాయకున్ని దర్శించుకున్న రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి

చిత్తూరు (ఉష శ్రీ) మే 21: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకంలో శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్ తో కలిసి స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకుల నుంచి వేదాశీర్వచనం చేశారు. భక్తుల సేవార్థం నూతనంగా నిర్మించిన రూ.14.74 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన వసతి గదులను, "వినాయకసదన్ అకామిడేషన్ బిల్డింగ్"ను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన బ్లాకుల్లో 108 గదులు, ఆధునిక సౌకర్యాలతో భక్తులకు మెరుగైన వసతి ఏర్పాట్లతో రూ.2.10 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఫర్నిచర్, టేక్ వుడ్ పడకలు, సోఫాలు, డైనింగ్ టేబుల్స్ తదితర సదుపాయాలు ఏర్పాటుచేశారు. ప్రతి గదిలో స్వామివారి ఫోటో ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించారు. భక్తులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే లు జగన్మోహన్, మురళీమోహన్, ఆలయం పాలక మండలి చైర్మన్ మనీ నాయుడు, ఇతర సభ్యులు, ఆలయ ఈవో పెంచల్ కిషోర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

శ్రీ మొగిలీశ్వర స్వామి హుండీ ఆదాయం రు.5,18,370.00/-లు

బంగారుపాళ్యం (ఉష శ్రీ) మే 21: మండలంలోని మొగిలి గ్రామంలో వెలసియున్నా శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం(పరాకామణి) గురువారం బి.వెంకటేశ్వర్లు , సీనియర్ అసిస్టెంట్ చిత్తూరు సహాయ కమీషనరు కార్యాలయం వారి పర్యవేక్షణలో, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యమ్.బి.విజయకుమార్, కార్యనిర్వహణాధికారి ఎ.మునిరాజవారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 85 రోజులకు గాను దేవస్థానం హుండీలు ద్వారా రూ 4,62,417.00లు , అన్నదానము హుండీలు ద్వారా రూ 55,953.00 రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, , సోమశేఖర్ నాయుడు, హోమ్ గాడ్ పి.రామమూర్తి, వాయల్పాడు భ్రమరాంబికా సేవా సమితి బృందం మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపి కార్యకర్త బండ్ల మహేష్ కి రూ.50వేలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి (ఉష శ్రీ) మే 21: నల్లచెరువు మండల టీడీపీ కార్యకర్త కు రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయాన్ని నల్లచెరువు మండల నాయకులు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కి తెలియజేయగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఊరతి చేతులు మీదుగా రూ 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర, మాజీ సింగిల్ విండో చైర్మెన్ అంజినప్ప, సుభాహన్, శుని తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలి

కదిరి (ఉష శ్రీ) మే 21: కదిరి సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఏపీ సివిల్ సప్లై హమాలీ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి బాబ్ జాన్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు ప్రభుత్వం ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని, ఒప్పంద గడువు మూగిసిన కూలి రేట్లు పెంచలేదని, ప్రతినెల 5వ తేదీ కల్లా బిల్లులు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, కొత్త వాళ్లకు పిఎఫ్ నెంబర్లు ఇవ్వాలని, పని మానేసిన హమాలీలకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని తదితర అంశాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మోహన్, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు ఫక్రుద్దీన్, రాము, చిన్న రాయుడు, మహబూబ్ బాషా, షాకీర్, తదితరులు పాల్గొన్నారు .

బాలల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

- శ్రీసత్యసాయి జిల్లాను బాలల సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 21 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాను బాలల సమస్యలు లేని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. శ్రీనివాసమూర్తి, వెంకట పద్మలత పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ నందు ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా బాలల హక్కుల పరిరక్షణపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం 18 ఏళ్ల లోపు చిన్నారుల విద్యా, వైద్యం కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన జీవించే, అభివృద్ధి చెందే, రక్షణ పొందే, భాగస్వామ్యపు హక్కులను ప్రతి బిడ్డకూ అందేలా చూడాలన్నారు. ఉమ్మడి అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లో బాల్య వివాహాల నమోదు ఎక్కువగా ఉందని, వీటిని అరికట్టేందుకు జీవో నెం. 39 ప్రకారం నియమితులైన నిరోధక అధికారులు పటిష్టంగా పని చేయాలన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలి. వారి విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు సెల్‌ఫోన్లు, బైకులు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలి. ప్రతి హాస్టల్‌లో బాలల హెల్ప్‌లైన్ నంబర్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వివరాలను ప్రదర్శించాలి. విద్యార్థుల కోసం సలహా/ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలి. జిల్లాలో 14 ఏళ్ల లోపు బాలకార్మికులు లేకుండా గుర్తించి, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి. బాలల చట్టాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. విద్యా, సంక్షేమ, ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక చొరవతో సమన్వయం చేసుకొని పనిచేయాలి. మీడియాలో వచ్చే బాలల సమస్యల కథనాలపై తక్షణమే స్పందించి వాస్తవాలను కలెక్టర్, కమిషన్ దృష్టికి తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, సిడబ్ల్యుసి చైర్మన్ రామలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను అరికట్టాలి

- కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలి
- పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల డిమాండ్

విజయవాడ / పుట్టపర్తి (ఉష శ్రీ) మే 21: విజయవాడలోని ఆర్.ఎస్.పి పార్టీ కార్యాలయంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు మంజుల సుబ్బరాయుడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రుల పై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు విద్యార్థులను బలవంతంగా తమ సంస్థలలోనే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయించే విధానం పూర్తిగా అన్యాయమని తెలిపారు బుక్ స్టాల్ లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల నుంచి డబ్బులను దోచుకుంటున్నారని విమర్శించారు. విద్య హక్కు కాగా, కార్పొరేట్ సంస్థలు దానిని లాభాల వ్యాపారంగా మార్చడం దారుణమన్నారు. ప్రతి సంవత్సరం అడ్మిషన్ల సమయంలో పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేయడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న పుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను ఒకే దుకాణం నుంచి పుస్తకాలు కొనుగోలు చేయాలని బలవంతపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, ఫీజులు మరియు ఇతర వసూళ్లపై నియంత్రణ తీసుకురావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేసే కార్పొరేట్ సంస్థలపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయ్యన్న, మొండి నందకిషోర్, అయ్య స్వామి, హరి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 21: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో, మహిళా కేసుల దర్యాప్తులో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా తప్పక వ్యవహరించాలని వారు తెలిపారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. సమావేశంలో కేసుల పెండింగ్ విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి, ఫోక్సో కేసులు, మహిళా సంబంధిత నేరాలు, గ్రేవ్ నాన్ గ్రేవ్ గంజాయి కేసుల దర్యాప్తు, వంటి వాటిపై స్టేషన్ల వారీగా సమీక్షించారు. డ్రోన్ల ద్వారా నిఘా, రౌడీ షీటర్లు , పాత నేరస్తుల కదలికలపై పర్యవేక్షణ, రోడ్డు భద్రత చర్యలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు తదితర అంశాలపై విచారణలో ఉన్న కేసులను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంబంధిత నేరాలు, ఫోక్సో కేసుల్లో పక్కా సాక్ష్యాధారాలతో దర్యాప్తు నిర్వహించి నిర్దిష్ట గడువులోగా చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళా, చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులకు న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడేలా సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీతో పాటు, సిఐలు రెడ్డప్ప నాగేంద్రప్రసాద్, ప్రభాకర్ మహమ్మద్ అలీ, సునీత , శివ రాముడు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం దేవస్థానం ఉష శ్రీ మే:21: లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయ ప్రాంగణం లోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించారు ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించి లోకోద్ధరణ కోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయ స్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదలీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోందని ఆలయ అధికారులు మీడియాకు తెలిపారు

ఆత్మకూరు 4వ వార్డులో నరకం దళిత కాలనీలపై అధికారుల కళ్లు మూత...!!

- ఆఫీసర్లు మారారు కానీ దళిత కాలనీల తలరాత మారలేదు సచివాలయ ఉద్యోగి అడ్రస్ ఎక్కడ...?
- పాముల భయం దోమల రాజ్యం ఏబీఎం పాలెం ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?
- కొత్త మున్సిపల్ కమిషనర్ గారూ ఇటు చూడండి ఏబీఎం పాలెం దళిత కాలనీల ఆర్తనాదం..!

శ్రీశైలం నియోజకవర్గం ఉష శ్రీ మే:21: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల చెంతకు తెచ్చామని చెప్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు కొందరు దాన్ని అభాసుపాలు చేస్తున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఎస్పీజీ ఏబీఎం పాలెం దళిత కాలనీల దుస్థితే ఇందుకు సజీవ సాక్ష్యం ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ చేయకపోవడంతో కాలనీల్లో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది.



కాగితాలకే పరిమితమైన సచివాలయం అడ్రస్ లేని ఉద్యోగి..! గతంలో ఈ ప్రాంతానికి ఖాజా అనే సచివాలయ ఉద్యోగి ఉన్నప్పుడు సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కారమయ్యేవి కానీ ఆయన బదిలీ అయి వెళ్లిన తర్వాత ఈ కాలనీకి కొత్తగా ఎవరిని నియమించారో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. జీతాలు తీసుకుంటున్న సచివాలయ ఉద్యోగి ఇంతవరకు ఒక్కసారి కూడా కాలనీ వైపు కన్నెత్తి చూడలేదంటే ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు

ఒకవైపు పాములు మరోవైపు దోమలు.. ప్రాణాలు అరచేతిలో..!! వారానికి ఒకసారి ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు వచ్చి నామమాత్రంగా ఒకచోట ఊడ్చేసి వెళ్తున్నారే తప్ప కాలనీ మొత్తం పట్టించుకునే నాథుడే లేడు మురికి కాలువల్లో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం గానీ, వేస్ట్ ఆయిల్ కొట్టడం గానీ పూర్తిగా మరిచారు. దీంతో కాలనీ దోమల గూడుగా మారింది. దీనికి తోడు ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు అడవిలా పెరిగిపోవడంతో రాత్రి వేళల్లో పాములు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు.

కొత్త కమిషనర్ యాక్షన్ లోకి దిగేనా..? ఈ దారుణ పరిస్థితిపై నూతన మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. ఏబీఎం పాలెం దళిత కాలనీలను స్వయంగా సందర్శించి, ఇక్కడి సమస్యలను పరిశీలించాలని కాలనీవాసులు కోరుతున్నారు. విధులను విస్మరించిన సచివాలయ ఉద్యోగిపై చర్యలు తీసుకుని, నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని.. కాలనీని పారిశుద్ధ్య రహితంగా మార్చాలని 'కాలనీ వాసులు కోరుతున్నారు

33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన గొట్టిపాటి

పుల్లల చెరువు ఉష శ్రీ మే -21 మండలంలోని ఇసుక త్రిపురారం గ్రామంలో 3.80 కోట్ల నిర్మాణం తో నిర్మించిన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , కలెక్టర్ విజయ సునీత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భముగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ,గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రైతుల అవసరాలు గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 32 కోట్లతో 2260 సోలార్ కనెక్షన్లు ఇస్తున్నామన్నారు.విద్యుత్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో ఏఈ,లైన్ మెన్ పోస్టులను ఇచ్చేందుకు చర్యలు తీసుకోబోతున్నామని ఆయన అన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు బ్యాలెన్స్ చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు.వెలుగొండ ప్రాజెక్టు ను త్వరలోనే పూర్తి చేసి ఈ ప్రాంతవాసుల కలలను నెరవేరుస్తామన్నారు. రంగన్న పాలెం దగ్గర ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణం పనులను గత పాలుకల సమయంలో నిర్వీర్యం చేశారని కానీ కూటమి ప్రభుత్వం లో 150 కోట్ల రూపాయలతో ఆరు నెలలో పూర్తి చేసి ప్రజలకు వెలుగులు అందించటం జరుగుతుందనిఅన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 215 సబ్ స్టేషన్ లు నిర్మించమని ఇంక నుంచి కూటమి ప్రభుత్వంలో కరెంట్ కోతలు లేకుండా చూసే బాధ్యత మందని పట్టణాలలో మరియు గ్రామాలలో పీడర్లు వేరు చేసి గ్రామాలలో 24 గంటలు కరెంట్ ఉండే విధంగా చేయటం మా బాధ్యత అని రైతులకు సరైన సమయంలో కరెంట్ అందువటం కోసం సబ్ స్టేషన్ లు ఇంకా ఏర్పాటు చేయటం కోసం సందేశించమిని అన్నారు..యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ నియోజక వర్గంలో లో ఓల్టేజ్ ఉన్న ప్రాంతాలలో రెండు సబ్ స్టేషన్ అడగటం జరిగిందని వాటిని త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, ఎం.ఆశోక్ రెడ్డి,ఎం. ఉగ్ర నరసింహా రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోవిద్యుత్ శాఖ ఎస్ ఈఎం.వెంకటేశ్వర్లు,డీఈ నాగేశ్వరరావు,ఏఈ కిషోర్,తహసిల్దార్ మల్లిఖార్జున నాయుడు, ఎంపిడివో మరియదాసు,టిడిపి మండల కన్వీనర్ పోట్లగోవిందు,సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, పయ్యావుల ప్రసాద్ బోగోలువెంకట సుబ్బారెడ్డి, శనగా. నారాయణరెడ్డి, మేడికొండ లక్ష్మీ నారాయణ,గజ్వ ల్లి.భాస్కరరావు,ఎం.రాధాకృష్ణ వివిధాగ్రామాల టిడిపి,జనసేన ,బిజెపి నాయకులు,ఐటివరం గ్రామ టిడిపి నాయకులు పాల్గొ న్నారు.

దేశం అభివృద్ధి కోసం మోడీ తీసుకునే నిర్ణయాన్ని

- రాహుల్ ఆర్థిక తుఫాన్ అని పేర్కొనడం విడ్డూరం.
- బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి...

మార్కాపురం ఉష శ్రీ మే 21:- పశ్చిమాసియాలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా దేశ ప్రజలను మేల్కొలిపి, దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ పొదుపు చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తే, దాన్ని భూతద్దంలో చూపిస్తూ దేశంలో "ఆర్థిక తుపాన్" రాబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొనడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనపై తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశం ఆర్థికంగా ఎదుగుతుంటే కాంగ్రెస్ నేతలకు మాత్రం ప్రతిసారీ 'తుపాన్'లే కనిపిస్తున్నాయని, ప్రజలు మాత్రం మోడీ నాయకత్వంలో అభివృద్ధి గాలిని ఆస్వాదిస్తున్నారని అన్నారు.. దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంటే.. కాంగ్రెస్‌కు మాత్రం ఇంకా కలల్లోనే సంక్షోభాలు కనిపిస్తున్నాయని సెటైర్ వేశారు.. రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో లేని భయాందోళనలు సృష్టించే ప్రయత్నమేనని అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఒత్తిడులు, యుద్ధ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా బలంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచంలో వేగంగా పెరిగిన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలవడం కేంద్ర ప్రభుత్వ సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ఓర్చుకోలేక దేశ ప్రజల్లో అశాంతి సృష్టించే విధంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు నిరాధార ఆరోపణలతో దేశ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, ఆర్థిక అక్రమాలు దేశాన్ని వెనక్కి నెట్టాయని... నేడు మోదీ ప్రభుత్వం పారదర్శక పాలనతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. పేదల సంక్షేమం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో

లేరని, మోదీ నాయకత్వంలో దేశ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి (ఉష శ్రీ) మే 21: పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్ గురువారం తనిఖీ చేసి రికార్డులను, స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కౌంటర్ ను పరిశీలించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, నేర నియంత్రణ కు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పేకాట , మట్కా, గంజాయి వంటి వాటిని అరికట్టే విధంగా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళా చట్టాల పై మహిళలకు , నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, సిఐ సురేష్, ఎస్సై క్రాంతి కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గొలుసు లాక్కున్న ఘటనపై కేసు నమోదు

ఎ కదిరి (ఉష శ్రీ) మే 21: పట్టణంలోని ఎంజీ రోడ్డుకు చెందిన పచ్చిపులుసు కాంతమ్మ(75) ఆమె ఇచ్చిన పిర్యాదు మేరకు ఆమె శివాలయంకు వెళ్లి తిరిగి ఎంజీ రోడ్డు నందు నడుచుకుంటూ వెళు ్తండగా, గుర్తుతెలియని వ్యక్తి వెనుక నుంచి వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు 85 గ్రాముల బంగారు తాళిబొట్టు గొలుసును బలవంతంగా లాక్కొని పరారయ్యాడనీ, స్థానికులు వెంటనే అతనిని పట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆ వ్యక్తి సమీపంలోని సందులలోకి వెళ్లి తప్పించుకున్నాడనీ, ఫిర్యాదుదారు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని పట్టణ సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. సంఘటన స్థల పరిసర ప్రాంతాలలో సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించడం, అనుమానితుల కదలికలపై సమాచారం సేకరించడం జరుగుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులు లేదా ఇలాంటి ఘటనలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరడమైనది. నిందితుడిని ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

కదిరి (ఉష శ్రీ) మే 21: కదిరి రూరల్ మండలం మొటుకుపల్లి గ్రామంలో సచివాలయంసమీపంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహించారు. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, కొత్త పింఛన్లు, కొన్ని రోడ్డు సమస్యలపై అర్జీలు వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా కృషి కొనసాగుతుందని తెలిపారు.

ఆటో డ్రైవర్లతో పోలీసులు సమావేశం

కదిరి (ఉష శ్రీ) మే 21: పట్టణంలోని ఆటోలకు స్కానింగ్ బోర్డులు ఏర్పాటు చేయుటకు సంబంధించి గురువారం సాయంత్రం ప్రత్యేక సమావేశంలో డిఎస్పి శివనారాయణ స్వామి, డీటీఆర్‌బీ ఇన్స్పెక్టర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ,టౌన్ సీఐ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి పెంచల రెడ్డి పాల్గొన్నారు. సుమారు 300 మంది ఆటో డ్రైవర్లతో సమావేశమై, ఆటోలకు స్కానింగ్ బోర్డులు ఏర్పాటు చేసుకోవడం యొక్క అవసరం మరియు ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్ రెండు వారాలలోపు తప్పనిసరిగా స్కానింగ్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆటోలకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా కలిగి ఉండడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

కదిరిలో హెరిటేజ్ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

కదిరి (ఉష శ్రీ) మే 21 : కదిరి మండల పరిధిలోని అల్లిపురి తాండ (ముత్యాలచెరువు) సమీపం లో గురువారం ఉదయం హెరిటేజ్ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి హెరిటేజ్ పాల సేకరణ విభాగ అధిపతి రామ్మోహన్ రావు పాల్గొని హెరిటేజ్ సంస్థ కదిరి ప్రాంతంలో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు ద్వారా పాడిరైతులకి గిట్టుబాటు ధరతో పాటు పాడి రైతుల అభివృద్ధి కోసం హెరిటేజ్ ద్వారా అందించే పశుదానా, పశు ఆరోగ్య సేవల గురించి, ఫీడ్, కాల్సియం, పాడి పశువుల కొనుగోలు కొరకు లోన్ సౌకర్యం, పశు ఆరోగ్య మరియు పశు బీమా మరియు రైతులకు ఉచిత ప్రమాద బీమా పథకం, ఫిన్లీస్ సంస్థ ద్వారా రైతులకు లోన్ ల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాడిరైతులతో పాటు, పాల సేకరణ ప్రతినిధులు, సంస్థ జోనల్ మేనేజర్ గోపాలకృష్ణన్, రీజినల్ మేనేజర్ హరి సర్వోత్తంరెడ్డి ,ఏరియా మేనేజర్ లక్ష్మీరెడ్డి, ప్లాంట్ ఇన్చార్జి చంద్రమోహన్ ,హెరిటేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN